ఆమె హృదయానికి
అద్దంలాంటి ఆ డైరీ
ఆమె ప్రేమనెలా
ఫలింపచేసింది?

**పసుపులేటి రాధాకుమారి కథ**

# ప్రేమా స్వాగతం

పూల వర్షంలా
అవిరామంగా పడుతోంది తుంపర.
వన్నెల మెరుపులతో
అద్భుత కలశం నుండి జారి...
చిత్తడికి విచ్చుకుంటున్న పువ్వులా
తడితడిగా మెరుస్తోంది!
ఇంద్రధనుస్సు!

"ఫెంటాస్టిక్! వెదర్ ఎంత ఆహ్లాదంగా ందో కదూ!

వర్షం వెలిసిన వాతావరణం...

సమ్మర్ ఈవినింగ్‌లు ఎంత థ్రిల్లింగా ంటాయో!

ఎప్పుడూ ఇంట్లో ముడుచుక్కూర్చుం ే ఇలాంటి ఫీలింగ్స్‌ను...

మిస్సవుతాం. ఇలాటి సాయంకాలాలు ంత బావుంటాయో!"

అంబ్రిల్లా క్రింద నుంచుని ఇంద్రధను స్సును దీక్షగా చూస్తూ అంది షీల.

"రియల్లీ! ఐ అగ్రీ విత్ యూ" షీలా క్కనే నిల్చున్న ధవళి అంది.

ఇంద్రధనుస్సు రాకతో మరింత అందం గా వెలిగిపోతోంది నీలాకాశం.

టప్... టప్

తుంపర కాస్త వర్షంలోకి దిగింది.

"వర్షం ఎక్కువయ్యేలా వుంది పద ీలా"

"ఛలో..."

అసలు ఈ మనుషులు వర్షాన్ని ఎంజా ్ చెయ్యక గొడుగుల మాటున, రైన్‌కోట్ ల చాటున దాక్కుంటారెందుకో?"

నీలా ఆఫీస్‌కు డుమ్మా కొట్టి!

బెడ్ రెస్ట్ తీస్కోడానికి అందరికీ కుదు




రొద్దూ...

చీర కుచ్చెళ్ళు చేతిలో పట్టుకొని ముం దుకు నడుస్తూ...

వచ్చింది రవళి.

గేట్ తీసి వస్తుండగానే

"అరెరె! ఇంత వర్షంలో బజారుకెళ్ళక పోతేనేం?

చూడండి ఎలా తడిశారో? డ్రెస్

ఛేంజ్ చేస్కోండి వెంటనే!''

హాల్లో నిల్చున్న కాంచనాదేవి హెచ్చరించారు.

''బ్రహ్మచారిణులకు తప్పదు కదా చేతులు కాల్చుకోవడం. వర్షమొచ్చినా? వరదలొచ్చినా పొద్దు లేనిదే పూట గడవదుగా! అందుకే ఈ బరువులు మోసుకొస్తున్నాం ఆంటీ!'' చెప్పి.

కూరలు, సరుకుల బ్యాగులు భారంగా కిచెన్‌లోకి తీస్కెళ్ళింది షీల.

''ఈ పిల్లకు వంట చేసుకొని తినడం కూడా బద్ధకం. ఆ... అన్నట్లు నీకు లెటర్ వచ్చిందమ్మాయ్ !''

ఇంట్లో లెటర్ తీసుకొచ్చి రవళికిచ్చారు కాంచనాదేవిగారు.

''థాంక్యూ ఆంటీ'' లెటర్ తీసుకొని ఇంట్లోకి నడిచింది రవళి.

కూర్చుని కవరు విప్పబోతుంటే—

''టీ తీస్కో రవళి'' టీ కప్పు అందించింది సీమ.

టీ త్రాగుతూ—

కవరులోని పేపర్లను బయటకు తీసింది.

రైటింగ్ అపరిచితంగా వుందే... అనుకుంటూ

ఫ్రం అడ్రస్ చూసింది రవళి.

గ్రీన్ ఇంక్‌తో సైన్ చేసిన ఆ పేరు చూడగానే...

కళ్ళు నలుముకుని మరీ చూసింది. కరెక్టే!

'వికేష్'

గుండె గదిలో కలవరపాటు...

మదిలో బంధించి ద్వారాలు మూసినా? కిటికీలోంచి దూసుకొస్తున్న తీపిస్వప్నాలు... గతానుభవాలు.

వికేష్... వికేష్ అని పలవరిస్తూ...

* * *

''వంట అయిపోయింది. స్నానం చేసిరా రవళి'' కిచెన్‌లోంచి అరిచింది సీమ.

పేపర్స్ సర్ది, డైరీలో దాచి బుక్స్‌రాక్‌లో పెట్టి—

స్నానానికెళ్ళింది రవళి..

బాత్‌రూమ్ నుండి బయటికి రాగానే..

''ఇది ఏ దేశానికి సంబంధించిన 'మ్యాపో' చెప్పగలవా రవళి?''

చపాతి అంచులు పట్టుకొని ఊపుతూ అడిగింది షీల.

డైనింగ్ టేబుల్ మీద ప్లేట్లు సర్దుతున్న సీమ—

''అవునవును! నువ్వు చేసే చపాతీలు మ్యాప్‌లోని 'ముక్కల్లా' చిల్లులుపడి, చిరిగిన దుప్పట్లా ముడుచుకుపోయి ఉంటాయ్ నీకంటే నేనే నయం'' ఎగతాళిగా అంది.

''నాకు చపాతీలు చెయ్యటం రాదని మొహమ్మాటం లేకుండా చెప్పాకదా! మీరు చేస్తుంటే అలా అయినా చెయ్యగల్గుతున్నా'' సమర్థించుకుంది షీల.

''అదిగో! అదే వద్దంటాను! నాకు చేతకాదని వెక్కిరించి, నువ్వు మాత్రం అన్ని తెల్సినట్లు మాట్లాడతావ్'' పోట్లాటకు సిద్ధమవుతూ అంది సీమ.

''అబ్బబ్బా ఆగండే! వంటచేసే వంతు

మీలో ఎవరికొచ్చినా! ఎప్పుడూ ఇదే గొడవ మీతో! చైల్డిష్ మెంటాలిటీ... భోజనం ముందు కూర్చుంటూ ఫైటింగ్‌కు రెడీ అవుతారు'' చిరుకోపంగా అంది రవళి.

''అందుకే చెప్తుంటాను కదా! ప్రతిరోజు నువ్వే వంటచేస్తే ఇలాటి ఇబ్బందులుండవ్. నీలా రుచిగా వంటలు చెయ్యటం మాకు రాదు. బయట పనులన్నీ మేం చేస్తాం. నువ్వు వంట చెయ్యవే?'' రిక్వెస్ట్.

''అలాగే! ముందు భోజనం కానియ్యండి''

* * *

శీలా, సీమ నిద్రపోయారని నిర్ధారించుకొని—

లేచి వెళ్ళి డైరీ తీసుకొని టేబుల్‌లైట్ వేసి, డైరీ మధ్య పేజీల్లో ఉంచిన కవరు బయటకు తీసింది. చిన్నగా కంపిస్తున్నాయ్ చేతులు.

మంచు ముసుగు జారిపోయి...

వేకువజామున వెన్నెల వీడ్కోలిస్తూ...

వొళ్ళు విరుచుకున్న కిరణాల్లా...

మదిలో పులకింతల పల్లవుల మేల్కొల్పు...

''మై డియర్ రవళి!''

ఎదురుగా వికేష్ నిల్చుని తన పేరు పెట్టి పిలుస్తున్నట్లు—

ఉలిక్కిపడింది రవళి మనస్సు.

ఆ అక్షరాలను చేతితో తడిమింది ప్రేమగా.

గత ఐదేళ్ళుగా తనలో అంతర్గతంగా దాచుకుని ఆరాధిస్తున్న తన ప్రియవల్లభుడు.


తన మనస్సరోవరాన్ని ఏలుతున్న రారాజు

తన మనస్సెరగక

ఇంజనీరింగ్ కోర్సుకని స్టేట్స్‌కెళ్ళిపోయిన

'వికేష్'

ఇన్ని రోజులకు...



అదీ...

తన పేరు మీద...

ఇన్ని అక్షరాలను పేర్చి పంపాడా?

రవళి!

గుర్తించావా నన్ను?...

యూనివర్సిటీ కాంపస్‌లో నువ్వు జాయిన్ అయిన మొదటిరోజే రాగింగ్‌లో భాగంగా నీకు డ్యాష్‌ఇచ్చి పడేసి...

మరోసారి అరీష్‌తో బెట్‌కట్టి కన్‌ఫ్యూజ్‌లో

నీ పెదవులను ముద్దాడిన... నేనే... 'నికేష్'ను. జ్ఞాపకం వచ్చాను కదూ... (అయినా నువ్వు నన్ను మర్చిపోతేగా జ్ఞాపకం చేస్కోవటానికి)

తనెలా మర్చిపోతుంది ఆరోజుని.

స్పెషల్ క్లాస్‌కు అటెండయ్యి. కారిడార్‌లో నడిచివస్తున్న తనని వెనుకవేపు నుంచి వచ్చి బలవంతంగా తనవేపుకు తిప్పుకుని పెదవుల రుచిని ఆస్వాదించి, తీరిగ్గా తన ముఖంలోకి చూచిన అతను... సీనియర్ స్టూడెంట్ నికేష్.

అతను షాకయ్యి... అంతలోనే తేరుకొని , తలవంచుకొని అక్కడినుంచి వెళ్ళిపోయాను.

సిగ్గుగా... ఎర్రబడ్డ ముఖంతో

మరుసటిరోజు కాలేజీకి వెళ్ళలేకపోయాను.

ఎప్పుడూ చుడీదార్ వెయ్యని నేను

షీల బలవంతం మీద... బర్త్‌డే దాని మనస్సు నొప్పించలేక చుడీదార్ వేస్కుని క్లాస్‌కెళ్ళాను.

(ఫ్రెండ్స్ అంతా క్యాంటిన్‌లో కూర్చుని టీ తాగుతుంటే! మాటల మధ్యలో చుడీదార్ వేసుకొని ఎవరూ గుర్తించని విధంగా ఒక పీరియడ్ క్లాస్‌కు అటెండవుతాను. నన్నెవరైనా గుర్తించగలరా? అరీష్ ఛాలెంజ్ చెయ్యగానే.

వెంటనే నికేష్ లేచి—

"నువ్వు గర్ల్స్ మధ్య కూర్చోవాలి మరి. హండ్రెడ్ రూపీస్ బెట్" అన్నాడు.

"ఓకె! అమ్మాయినని ముద్దు కూడా పెట్టు. అందరికీ మంచి ఎంటర్‌టైన్‌మెంట్ దొరుకుతుంది" నవ్వుతూ అన్నాడు అరీష్.

మరుసటిరోజు—

అదే టైంకి—

అరీష్ వేసుకున్న చుడీదార్ కలర్, నే వేసుకున్న చుడీదార్ కలర్ ఒక్కలాగే ఉండటంతో కన్‌ఫ్యూజై అరీషనుకుని నన్ను ముద్దు పెట్టుకున్నాడని, ఈవినింగ్ క్యాంటిన్‌లో 'సారీ'తోపాటు చెప్పాడు అరీష్. ఆ తర్వాత తనతో మాట్లాడటానికి బిడియపడుతూ మొహమాటంగా దూరంగా మసలే నికేష్ అంటే జాలి... ప్రేమ కలిగాయి.

జారిపోతున్న పేజీలను సరిగా పట్టుకుని, చూపు అక్షరాల వెంబడి నడిచింది.

... ఆ తర్వాత... తర్వాత నా ఊహలు రూపం పోసుకుని, ఆకృతి పొంది నా ముందు కొచ్చింతర్వాత గుర్తించాను!

ఆ అద్భుత మంజరివి నువ్వేనని...

క్లాసులో కూర్చున్నా...

లెసన్స్ వింటున్నా...

గేమ్స్ ఆడుతున్నా...

నిద్రపోతున్నా...

మేల్కొనున్నా...

ప్రతి క్షణం నీ ధ్యాసే!

నువ్వు కన్పించని రోజు (ఊహాల్లోనైనా) పనిష్మెంట్‌లా ఫీలవుతుంటే!

"ఏ పాగల్ ఫన్ ఛోడో యార్"

"ఏక్ దివానా షెహర్ మే..."

"ప్రేమ రోగి..."

"ఆ దేవదాస్ వారసుడు ఈ ప్రేమదాస్..."

"రొమాంటిక్ అండ్ ట్రాజెడీ హీరో నికేష్... రియల్లీ యూ ఆర్ గ్రేట్ యార్..."

"లవ్ ఈజ్ బ్లైండ్! ఇస్‌కో ఛోడో యార్..."

ఫ్రెండ్‌షిప్ నుంచి దూరమవుతున్నావని! తలోవిధంగా అన్నారు. నా నుంచి ఎలాంటి రెస్పాన్స్ రాకపోవటంతో!

అందరిలా కామెంట్స్ విసరలేదు అరీష్.

"ఆడవారి హృదయాన్ని 'అగాధం'తో ఎందుకు పోల్చారో తెల్సా?

'అగాధపులోతున అంతుచిక్కని అంచులు తగలక'

మహావృక్షాన్నైనా కదిలించొచ్చు కాని ఆడవారి హృదయాన్ని కదిలించడం అంత తేలికైన పనికాదు, నిస్సూ!"

నువ్వు రవళిని ప్రేమిస్తున్నావ్!

నో డౌట్!

అదో డేంజర్ స్పాట్‌కు నిలయమైన గేమ్, ఏ జాదూగర్...

ఓడటం... గెలవటం అన్నది నీ చేతుల్లో లేదు.

ఆ అమ్మాయి మనస్సుపై ఆధారపడుంది.

నీకెంత కెపాసిటీ... ప్రాపర్టీ ఉందో ప్రేమ విషయంలో కలపకు.

ప్రేమలోని రిస్క్‌ను పాజిటివ్‌గా ఆలోచించు... స్పందనలేని మనస్సుతో రాజీపడొద్దు. మీ పేరెంట్స్ అభ్యంతరాన్ని డోంట్ కేర్... అనెయ్యగలవ్. ఆ అమ్మాయిని మాత్రం మర్చిపోలేనంటావ్... ఓకె.

ప్రేమ మహోన్నత శిఖరాగ్రం వంటిది. ఎలాటి వత్తిళ్ళకు లొంగక, కదలకపోవటం



## ట్రాన్స్‌ఫర్

"నీ అవిధేయతకు పనిష్మెంట్‌గా నిన్ను శంకరగిరి మాన్యాలకు ట్రాన్స్‌ఫర్ చేసానని చెబుతుంటే అలా ఎగిరి గంతులేస్తున్నావేంటయ్యా?!" అయోమయంగా అడిగాడు ఆఫీసర్.

"నా నేటివ్ ప్లేస్ శంకరగిరిమాన్యాలకి చాలా దగ్గర్లో వుంది సార్" సంబరంగా చెప్పాడా ఉద్యోగి.

-ఎం.రాధాకిషన్ (సికింద్రాబాద్)

పదిలమైన ప్రేమకు నిదర్శనం. ఆకర్షణతో హీరోవర్షిప్ పెంచుకున్నా అది లాంగ్‌లైఫ్‌ను తుదిలోనే దుఃఖభరితం చేస్తుంది.

పరస్పర ప్రేమకు

'నమ్మకం' ముఖ్యం

అండర్‌స్టాండింగ్ లేని ప్రేమ...

ఎడారిలో ఏకాకి లాటిది.

బైదిబై... క్లాస్ తీస్కున్నానని విసుక్కోకు. బెస్టాఫ్ లక్.

దేవదాసుకు — మజ్నూకు

అరీష్ లాటి ఫ్రెండ్ ఉంటే ఎంత బావుండేదో కదా! అన్పించిందా క్షణం.

* * *

**రాలిపోతూ వసంతం రాకకోసం ఎదురు** చూసే ఎండుటాకులా

నీ కోసం ఎదురుచూస్తుంటే... ఆశాదీపాన్ని మలుపుతూ...

'షాకింగ్ న్యూస్'

నీకు మ్యారేజ్ సెటిలై నువ్వు వెళ్ళిపోతున్నావని తెల్సి! కృంగిపోయి... పగిలిన అద్దంలా హృదయం కన్పిస్తుంటే, రెక్కలు విరుచుకున్న ప్రతి పువ్వు ఆరిన దీపంలా మలిగిపోతున్నట్లే... జీవితం వ్యర్థం అనుకుని నీకు దూరంగా స్టేట్స్‌కు వెళ్ళిపోయినా — వెలుతురు విలువ చీకట్లో తెల్సినట్లు... మరింత నీ జ్ఞాపకాలు నా చుట్టూ అల్లుకుపోయాయి.

శరీరానికైన గాయాలకు మెడిసిన్ ఉంది

కాని!

ప్రేమతో గాయపడ్డ మనస్సుకు

మెడిసిన్ ఎక్కడ దొరుకుతుంది?

అమ్మా నాన్న నన్ను పెంచింది... ప్రేమతో

నేను, చెల్లి పెరిగింది... ప్రేమతో

ప్రేమలో పుట్టి

ప్రేమలో పెరిగి

చివరికి...

ప్రేమతోనే అంతమవుతోంది?!

నిన్ను ప్రేమించిన నా

మనస్సు!

మేరా ప్యార్ తుమారేలియే! సిర్ఫ్ తుమారేలియే.

స్టేట్స్‌లో ఉండలేక ఇండియా వచ్చేసినా!

మంచు ముసుగు దాగిన శిఖరాల్లా

నీ జ్ఞాపకాలతో ఇంట్లోనే క్లైంపాస్ చేస్తున్న నాకు!

ఓ గొప్ప మలుపు...

ఈ జీవితానికో గొప్ప ప్రజెంటేషన్

అనుకోని అతిథిలా...

ఆనందం — ఆవేదన కలయికలో తియ్యటి...

అశ్రువుల బాష్పాలు — నా లేశమైన ఆశకు కొత్త చివురు తొడిగి — కన్నీటికి కారణమేదయినా? దాని అగమనం ఆనందంవేపే!

నా ఫీలింగ్స్‌ను

ఎలా ఎనలైజ్ చేయను?

అనుకోకుండా నన్ను కల్సింది శీల. నీ గురించి ఒక్క మాట కూడా చెప్పకుండా నాలుగు డైరీలు నా ముందు పెట్టి 'ఇవి రవళికి మరో రూపాలు. చదివి సమస్యను

ఎలా సాల్వ్ చేస్తావో నీ ఇష్టం' అంటూ వెళ్ళిపోయింది.

ఊపిరి కూడా సరిగా పీల్చలేకపోయాను.

డైరీలన్నీ చదివేవరకు! ఇంత ప్రేమను గుండెల్లో దాచుకుని ఇన్నేళ్ళు ఎలా ఉండగలిగావ్ రవళీ?!

నిన్ను విడిచి వెళ్ళిపోయేరోజు ఏ మాత్రం

చిన్న హింట్ దొరికినా
నీకు దూరమయ్యేవాణ్ణే కాదు.
ఎనీహౌ!
జారిపోయావనుకున్న నిన్ను
మళ్ళీ దక్కించుకున్నాను.
నీ లేత చెక్కిలిమీద నుంచి జారిపోయే..

ప్రతి కన్నీటి బిందువు...
నా కోసం తపిస్తోందని తెల్సింతర్వాత
ఇంకా నీకు దూరంగా ఉండలేను.
నా కోసం వేసారిన కాటుకకళ్ళలోకి మెరుపుల పువ్వులు పూయించేందుకు...
చిర్నవ్వుకు దూరమవుతున్న నీ పెదవుల పై
వెలుగులు నింపేందుకు...
నీ ఒంటరి జీవితానికి తోడుగా... వస్తున్నాను రవళీ!
నీ కిష్టమైన సమ్మర్ ఈవినింగ్... నీ ముందుంటాను.
ఎదురుచూస్తుంటావ్ కదూ!...

నీ విశేష్

కళ్ళలోనుండి ఆనందబాష్పాలు దుముకుతుంటే—

లెటర్‌ను గుండెలకు హత్తుకుని కళ్ళు మూసుకుని చైర్‌లో చేరగిలబడింది రవళి.

...!

...!

...!

భుజంమీద చెయ్యి పడటంతో కళ్ళువిప్పింది రవళి.

ఎదురుగా షీల.

"షీలా! నువ్వు... నీకంతా తెల్సా?!"



## అలా

"ఏం చేసినా పోవడంలేదు. అబద్ధాలాడే ఈ చెడ్డ అలవాటు మీకెలా వచ్చిందండీ?" అడిగింది భార్య

"స్నేహితుల ముందు నిన్ను ఎప్పుడూ పొగుడుతూ ఉండటంచేత!" అన్నాడు భర్త.

—సిరిసిల్లా రశీద్ శిక్టక్ (బీబీపేట)

సిగ్గుగా, సంకోచంగా అడిగింది రవళి.

నీ డైరీలు చదివింతర్వాత తెల్సింది నువ్వు నికేష్‌ను ప్రేమిస్తున్నావని. మ్యారేజ్ క్యాన్సిల్ చేసి, మీ పేరెంట్స్‌ని ఎదిరించి... ఇక్కడకొచ్చి జాబ్ చేస్తున్నావని తెల్సు!

కాని!

నీతోపాటు ఇక్కడ వుంటూ జాబ్ చేస్తున్నాను, ఎందుకో తెల్సా?

నిన్ను, నికేష్‌ను కలపాలని.

అందుకే పిహెచ్.డి చెయ్యకుండా ఇక్కడే వుండిపొయ్యాను.

నీ బెస్ట్‌ఫ్రెండ్స్‌గా...

నేను, సీమ ఇద్దరం ప్లాన్ ప్రకారం ఇక్కడికొచ్చాం.

సీమ తన మ్యారేజ్‌ను

నేను పిహెచ్.డిని పోస్ట్‌పోన్ చేస్కున్నాం.

నీ ప్రేమ మా దగ్గర దాచినా మేం కనిపెట్టాం.

నువ్వు...

పార్వతిలానో... మరో

లైలాలాలో...

జూలియట్‌లానో... మరో

క్లియోపాత్రలానో...

కాకూడదని

నీకు నువ్వుగా మనసువిప్పి చెప్పలేవని తెల్సి, నీ మనోభావాల భాష్యాలను — యధాతథంగా నింపిన డైరీలను నికేష్ ముందుంచాను...''

అంతవరకు ప్రక్కన నిల్చున్న సీమ దగ్గరగా వచ్చి—

''ప్రేమనెప్పుడూ దాచుకోకూడదు రవళీ! ఇది నీ పర్సనల్ ప్రాబ్లెం కాని, నువ్వు ప్రేమించిన ప్రియుడికి నీ లైఫ్ పార్టనర్‌గా స్థానం ఇవ్వటం సుఖప్రదం. యూసీ — ప్రేమించటం గొప్పకాదు! దాన్ని నిలుపుకోవటమే గొప్ప తపస్సు. ప్రేమ స్పందనలేని మనిషి శిలతో సమానం. ఐ హేట్ ఇట్! ప్రేమలో ఓడినా! గెల్చినా అది మనసున్న వారికే వరప్రదం.''

''సీమా...''

సీమను కౌగలించుకుంటూ ఏడ్చేసింది రవళి.

''ఇక నీకు బాధపడే రోజులు లేవ్ రవళి. కూల్‌డౌన్... ప్లీజ్... ఈరోజే నికేష్ వచ్చేది. హ్యాపీగా వుండు. వచ్చింతర్వాత నిన్ను ఏడ్పించామని నికేష్ మమ్మల్ని చివాట్లేస్తాడు'' మళ్ళీ మామూలు ధోరణిలో సరదాగా అంది షీల.

''షీలా! నన్ను క్షమించవే! నీకు నా గురించి చెప్పనందుకు'' షీల చేతులు పట్టుకుని అంది రవళి.

''ముందు నువ్వు నన్ను క్షమించాలి''

''నిన్నా! దేనికే క్షమించడం'' ఆశ్చర్యంగా అంది.

''నికేష్ నా కజిన్ బ్రదరని నీ దగ్గర దాచినందుకు''

''వ్వాట్...''

''???''

''నికేష్... నికేష్ నీ కజిన్ బ్రదరా?... మరి నాకు... నా దగ్గర ఇన్ని రోజులెందుకు దాచినట్లు?''

"ప్రేమ పరీక్ష"

"ఏమిటే?..."

"అవును! మీ ఇద్దరిది నిజమైన ప్రేమో? లేక ఆకర్షణో తెల్సుకుందామని"

"అన్నీ తెల్సీ... తెల్సుకొని... మధ్యలో నన్ను ఏడ్పించారన్నమాట" కళ్ళు తుడుచుకుంటూ అంది రవళి.

"కొన్ని కొన్ని విషయాలు లేటుగా చెప్తేనే లేటెస్ట్‌గా వుంటాయ్. సస్పెన్స్ విడిపోయిందిగా. ఇకనైనా చిర్నవ్వు నవ్వవే"

"నా కోసం నువ్వింత త్యాగం చేసింత ర్వాత ఆఫ్ట్రాల్ ఓ చిర్నవ్వు నేను నవ్వలేనా?"

షీలాను మంచంపై తోసి నవ్వింది రవళి.

* * *

"ఇన్నేళ్ళొచ్చినా చీర కట్టుకోడానికి రాదు" దగ్గరగా వచ్చి చీర సవరించబోయారు కాంచనాదేవి.

"చీరకట్టుకి, వయసుకు సంబంధమేమిటి ఆంటీ?"

దూరంగా జరిగి అడిగింది షీల అమాయకంగా—

"పెళ్ళయింతర్వాత అడుగు!... అవునూ ఆ తర్వాత కూడా ఈ చుడీదార్లు మానవా?" అనుమానంగా అడిగారు.

"అమ్మో! చుడీదార్లు వేస్కోకుంటే నాకు బట్టలేసుకున్నట్లే వుండదు... అందుకని ఇవే శరీరానికి గుడ్ అండ్ బెస్ట్"

"నువ్వింతే అమ్మాయ్! ప్రశ్నకు ప్రశ్నతోను — సమస్యను సమస్యతో ముడి పెడతావ్!..." రవళివేపు తిరిగి.

"చాలా బాగా కట్టావమ్మాయ్ చీర! గుడ్ చీరకట్టు అంటే ఇలా వుండాలి" మెచ్చుకున్నారు కాంచనాదేవి.


బయటనుంచి పరుగెత్తుకొచ్చింది సీమ.

"రవళీ! నికేష్ వచ్చాడు"

గభాల్న కిటికీలోంచి చూసింది రవళి.

గేట్‌లోంచి తీసుకొచ్చి

చేమంతి పాదల దగ్గర బైక్



స్టాండేస్తూ...

కన్పించాడు.

'నికేష్'


అప్పటికే గుమ్మం దగ్గర నిల్చుకున్న శీల పిల్చింది లోపలికిరమ్మని.

లోపలికొచ్చి కూర్చున్న నికేష్‌కు టీ తీసుకెళ్తుంటే చెప్పింది శీల—

"ఇన్ని రోజుల వ్యధ, బాధలు ఇక్కడే వొదిలేసి, నీ స్వచ్ఛమైన మనస్సుతో ప్రేమ సౌరభాన్ని మాత్రమే తీసుకెళ్ళు. యూ కెన్ గో... ఆల్ ది బెస్ట్"

కోటి ఆశలను గుభాళించుకుంటూ హాల్లోకి నడిచింది రవళి.

*



డిజైన్: జి.దుర్గ (హైదరాబాద్)